ప్రజాభీష్టం
ఈమాట

భద్రాద్రి కొత్తగూడెం BHADRADRI KOTHAGUDEM | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 1 ISSUE : 1 | శుక్రవారం, 27 మార్చి, 2026 FRIDAY, MARCH 27, 2026 | పేజీలు: 4 PAGES : 4 | వెల: 2-00 RS : 2-00

Wanted Reporters
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో త్రీవలో విలువేసున్న
మాతృభాష తెలుగు దినపత్రికకు అన్ని ప్రాంతాల్లో విలేకర్లు కావలెను. సీనియర్లకు, విలేకర్లు గా
రాణించాలనే ఉత్సాహవంతులకు అవకాశం
ప్రజాభీష్టం ఈమాట
PRESS REGISTRAR GENERAL OF INDIA (PRGI) TGTEL/26/A1456
వివరాలకు సంప్రదించండి
9491735677
వార్తల వెనుక వాస్తవం.. ప్రజాభీష్టమే మా లక్ష్యం!

కల్యాణ వైభోగమే!

- నేడు భద్రాద్రి రామయ్యకు కల్యాణం.. • రేపు మహాపట్టాభిషేకం..
- కల్యాణ వేడుకకు హాజరై పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం
- రూ.351కోట్లతో భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకూ శంకుస్థాపన
- ఆలయ అభివృద్ధి మాస్టర్‌ప్లాన్‌ను విడుదల చేసిన తుమ్మల
- కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు





భద్రాచలం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం. ఇది పుణ్య తీర్థం కూడా.ఇక్కడ ప్రతి యేట సాంప్రదాయబద్ధంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ ఏడాది ఆ ఘడియలు రానే వచ్చాయి. నేడు (శుక్రవారం) మధ్యాహ్నం ఖచ్చితంగా 12 గంటలకు అభిజిత్ లగ్నాన రాము లోరు సీతమ్మవారిని పరిణయ మాడనున్నారు.ఇందుకోసం మిథు లా ప్రాంగణం అందంగా ముస్తాబయింది. ఈ అపురూప వేడుక ను కళ్లారా చూడాలని దేశ నలుమూలల నుంచి నుంచి భక్తులు వేలాది సంఖ్యలో భద్రగిరికి పయనమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరవుతున్నారు. ప్రభుత్వం తరపున శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పట్టువస్త్రా లు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికా రులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొననున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలంలో అన్ని ఏర్పాట్లను చేసింది. రాష్ట్ర జిల్లా అధికార యంత్రాంగం తుది ఏర్పాట్లపై నిమగ్నమైంది. ఇదిలా ఉండగా భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

భద్రాచలం ప్రతినిధి, మార్చి 26 (ఈమాట):

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శుక్రవారం జరిగే సీతారాముల కల్యాణోత్సవం, శనివారం జరిగే శ్రీరామ మహా పట్టాభిషేకం కోసం భద్రాద్రి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభిత కల్యాణ వేదికపై సీతారాముల పరిణయ వేడుక శుక్రవారం అట్టహాసంగా జరగనుంది. కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తజనం భారీగా భద్రాద్రికి చేరుకుంటున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది. కల్యాణ వేడుక నిర్వహించే మిథిలా స్టేడియంలో భక్తుల కోసం చలువ పందిళ్లు వేశారు. కల్యాణ మండపాన్ని పుష్పమాలలతో అందంగా అలంకరించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు కల్యాణ ఏర్పాట్లను పరిశీలించారు. గతేడాది మాదిరిగానే కల్యాణ మండప ప్రాంగణంలో ఎండ వేడి నుంచి భక్తులు సేద తీరేందుకు పొగ మంచు సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. పలు చోట్ల తాత్కాలిక విశ్రాంతి మందిరాలను ఏర్పాటు చేశారు. 2వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది బందోస్తులో ఉన్నారు. దేవస్థానం అధికారులు భక్తుల కోసం 3లక్షల లడ్డూలు, 5లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను సిద్ధం చేశారు. భక్తులకోసం తెలుగు రాష్ట్రాల నుంచి 406 బస్సులను నడుపుతున్నారు.